ఘనంగా బోనాలు

దండేపల్లి, జూన్ 23 : నెల్కివెంకటాపూర్‌లో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి వెళ్లారు. నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

కన్నెపల్లి, జూన్ 23 : ఎల్లారం పోచమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ధర్మగుండాలలో స్నానాలు చేసి, ఆలయం చుట్టూ డప్పుచప్పుళ్లతో ప్రదక్షణలు చేశారు. బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

మందమర్రి రూరల్, జూన్ 23 : మండలంలోని పొన్నారంలో మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయానికి బయల్దేరారు. అమ్మవారికి నైవేద్యం సమరిపంచారు. మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు ఈద పద్మ లింగయ్య, సంకే లక్ష్మి శ్రీనివాస్, బొజ్జ రాజమణి, రాములు, పద్మ, శ్రీనివాస్, సుజాత, సమ్మయ్య, దొండ సంపత్ పాల్గొన్నారు.

దండేపల్లి : బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

కన్నెపల్లి : ఎల్లారం పోచమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

బెల్లంపల్లి/తాండూర్, జూన్ 23 : తాండూర్ మండల కేంద్రంలోని సేవాజ్యోతి అనాథశరణాలయంలోని విద్యార్థులకు ఆదివారం మాతృ హృదయం సంక్షేమ సంస్థ బెల్లంపల్లి ఆధ్వర్యంలో 300 నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మచ్చకుర్తి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. 8 ఏండ్లుగా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ఇతర స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబూసి శ్రీనివాస్, చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, నిచ్చకోల వంశీకృష్ణ, తాజొద్దీన్ బాబా, అమీర్, సదానందం, సేవాజ్యోతి వ్యవస్థాపక అధ్యక్షురాలు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేస్తున్న సంస్థ సభ్యులు

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

తాండూర్, జూన్ 23 : రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదాతలే రియల్ హీరోలు అని విద్యా భారతి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు సురభి అగమరావు అన్నారు. విద్యా భారతి బలగం ఆధ్వర్యంలో ఆదివారం సురభి మినీ ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఎంసీ మెంబర్ సురభి శరత్‌కుమార్, సొసైటీ వైద్యులు రంజిత్ కుమార్, జిల్లా ఎంసీ మెంబర్స్ కాసర్ల శ్రీనివాస్, అభినవ సంతోష్, సభ్యులు కాసర్ల రంజిత్, సూపర్‌వైజర్లు కే మాధవి, విజయ్ కుమార్, స్టాఫ్ నర్సులు సంధ్య, సాయి లక్ష్మి, టెక్నీషియన్ వేణు, పీఈటీ తొగరు శ్రీనివాస్, రక్త దాతలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మంచిర్యాలటౌన్, జూన్ 23 : పట్టణంలో తాగునీటి సమస్యలేకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఆదేశించారు. పట్టణంలోని ఏడో వార్డు ఎన్టీఆర్ నగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలువురు మహిళలు ఎమ్మెల్యే పీఎస్సార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, అక్కడికి వెళ్లి, స్థానికులతో మాట్లాడారు. తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను అక్కడకు పిలిపించారు. పైపులైన్లలో ఇబ్బందులు తలెత్తడం వల్ల నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని, రెండు రోజుల్లో యథావిధిగా తాగునీటి సరఫరా ఉటుందని చెప్పడంతో స్థానికులకు సమస్యను వివరించారు. త్వరితగతిన పనులు చేపట్టాలని, వీలైనంత త్వరగా తాగునీటి అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు ఉన్నారు.

తెలంగాణ దశాబ్ది కవి సమ్మేళనం

మంచిర్యాల అర్బన్, జూన్ 23 : జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన తెలంగాణ దశాబ్ది కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ముత్యబోయిన మలయశ్రీ, సంస్థ గౌరవ అధ్యక్షుడు బిజుమల్ల ఆనంద్ రావు, సంస్థ ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, డాక్టర్ శ్రీనాథ్ గౌడ్, జంబోజు సత్తయ్య హాజరయ్యారు. తెలంగాణ సాధించిన పదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందని, ఇంక ఎంతో అభివృద్ధిని సాధించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కవులు, కళాకారులకు మంచిర్యాలలో కళాభవన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. అనంతరం కవులు కళాకారులు తెలంగాణపై వచనం పద్యాలు పాడారు.

రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలి

లక్షెట్టిపేట, జూన్ 23 : రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అన్నారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొల్లూరి రవికుమార్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మెరువాట్ల రాజలింగం, దర్శనాల నవీన్, అక్కల సురేశ్, కళ్లెపల్లి విక్రమ్, ఈశ్వర్, దుర్గాప్రసాద్, దినేశ్‌కుమార్, దిలీప్, సతీశ్, ప్రశాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బురదమయంగా మారిన సీసీ రోడ్డు

సీసీ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఇది సీసీ రోడ్డే..!

పై చిత్రాల్లో కనిపిస్తున్నది పూర్తిగా బురదమయంగా మారిన రోడ్డు. కానీ, దీనిని మట్టి రోడ్డు అనుకుంటే మాత్రం పొరపాటే..! చెప్పాలంటే అది సీసీ రోడ్డు. వివరాల్లోకి వెళితే.. దహెగాం మండలం ఒడ్డుగూడ పంచాయతీ పరిధిలోని గూడెం(ఒ) రోడ్డు ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికే నీరునిలిచింది. పూర్తిగా బురదతో చిత్తడిగా మారింది. కాలనీవాసులు నడిచేందుకు కూడా నానా అవస్థలు పడుతున్నారు. ఇలాగే బురదతో దోమలు వృద్ధి చెంది, వ్యాధులు వ్యాప్తిచెందే ప్రమాదమున్నదని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇది సీసీ రోడ్డు అయినప్పటికీ సైడ్‌డ్రైన్ లేకపోడంతో వర్షపు నీరు వెళ్లలేక రోడ్డుపైనే నిలుస్తున్నదని కాలనీవాసులు అంటున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేవని, ఏమీ చేయలేమని సమాధానం ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

- దహెగాం, జూన్ 23

ఆదివాసుల సంక్షేమానికి అండ

- బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్
- బెజ్జాలలో 69 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

తాండూర్, జూన్ 23 : ఆదివాసుల సంక్షేమానికి పోలీసుల అండ ఎప్పటికీ ఉంటుందని బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ అన్నారు. మండలంలోని నర్సాపూర్ పంచాయతీ పరిధిలోని మారుమూల ఆదివాసీ గ్రామాల గిరిజనులకు ఆదివారం రాబిన్ హుడ్ ఆర్మీ ఎన్జీవో హైదరాబాద్, దాతల సహకారంతో తాండూర్ సీఐ కే కుమారస్వామి ఆధ్వర్యంలో సుమారు 69 కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఏసీపీ రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎసీపీ మాట్లాడుతూ.. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు చదువుకునేలా చూడాలని, అన్నింటికీ చదువు ఆయుధమని పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయని అత్యాశకు పోయి, నకిలీ విత్తనాలు, ఎరువులు కొనవద్దన్నారు. లైసెన్స్ కలిగిన వ్యాపారుల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి, రసీదులు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, వ్యాధులు సోకకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కే కుమారస్వామి, తాండూర్, మాదారం ఎస్ఐలు సీహెచ్ కిరణ్‌కుమార్, గొల్లపెపల్లి అనూష, రాబిన్ హుడ్ ఆర్మీ ఎన్జీవో హైదరాబాద్ ప్రతినిధులు, గ్రామ పటేల్‌లు పరబత్‌రావు, టేకం గంగు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు సరుకులు అందజేస్తున్న ఏసీపీ రవికుమార్, సీఐ, ఎస్ఐలు

27నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

మంచిర్యాలటౌన్, జూన్ 23 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బండ మీనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్ తెలిపారు. మంచిర్యాలలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ (రూబీ)లో ఆదివారం వారు మాట్లాడారు. మంచిర్యాలలోని గ్రీన్‌సిటీలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో యూనిక్స్ సన్‌రైజ్ 10వ రాష్ట్ర స్థాయి సీనియర్స్ మెన్ అండ్ విమెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని జిల్లాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు, రెఫరీ, కంట్రోలర్, 8 మంది అంపైర్లు, 12 మంది పీడీలు, జిల్లా అసోసియేషన్ బాధ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. టోర్నీలో పాల్గొన్న వారందరికీ భోజనం, వసతి కల్పిస్తామన్నారు. 27న క్వాలిఫై మ్యాచ్‌లు, 28 నుంచి 30 వరకు మెయిన్ డ్రా మ్యాచ్‌లు ఉంటాయని వివరించారు. సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి సత్యపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఏ రమేశ్‌రెడ్డి, కందికట్ల మధు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు